కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బేబీ నాయన గెలుపునకు మద్దతుగా బైక్ ర్యాలీ

విశాలాంధ్ర-బొబ్బిలి: ఈనెల 13న జరుగు సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా బేబీ నాయన సైకిల్ గుర్తుపై పోటీ చేస్తున్నారని సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా ఒక అవకాశం కల్పించాలని పట్టణం లో రాజావారి షాప్ లో చిరు వ్యాపారులు చేసుకోని జీవనం సాగిస్తున్న పలువురు గురువారం భారీ మెటారు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పట్టణంలో పలు వీధులతోపాటు పాత బొబ్బిలి, గొల్లపల్లి తదితర ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు.

రూ. 40వేల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టిన జగన్

- టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు
- ఉత్తరాంధ్ర ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టిన బొత్స

విశాలాంధ్ర-చీపురుపల్లి: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 40 వేల కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని కొల్లగొట్టారని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. గురువారం సాయంత్రం విజయనగరం జిల్లా చీపురుపల్లి లో జరిగిన ప్రజాగళం సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆంధ్ర రాష్ట్రాన్ని లూటీ చేశారని అన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తుడుచుకుపోతుందని అన్నారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని చిత్తుచిత్తుగా ఓడించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని మట్టి లో కలిపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. చీపురుపల్లిలో తెలుగుదేశం పార్టీకి మంచి ఊపు వచ్చిందని, తెలుగుదేశం పార్టీ ఊపు చూస్తుంటే కళా వెంకట్రావు భారీ మెజారిటీతో విజయం ఖాయం అన్నారు. చీపురుపల్లిలో తెలుగుదేశం పార్టీ పట్ల ప్రజలు చూపుతున్న ఈ అభిమానానికి బొత్స గుండెల్లో రైళ్లు పరిగెడుతాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పేందుకు రాష్ట్ర ప్రజలు కసి పట్టుదలతో ఉన్నారన్నారు. రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత ప్రజల జీవితాల్లో మార్పు రాలేదని మహిళలకు న్యాయం జరగలేదని రాష్ట్రంలో హింస రాజకీయాలు అరాచకాలు అవినీతి దోపిడీ విరిగిపోయాయని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ఈ హింస రాజకీయాలకు అరాచకాలకు. భూ కబ్జాలకు దోపిడీలకు అక్రమాలకు అవినీతికి ముగింపు పలకాలని ఆయన పిలుపునిచ్చారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే డిఎస్సి పై మొదటి సంతకం చేయనున్నామని అన్నారు. ఈ జిల్లాకి ఈ చీపురుపల్లి మంత్రి బొత్స సత్యనారాయణ ఏం ఉద్ధరించాడని అన్నారు. విశాఖపట్నం అన్ని విజయసాయిరెడ్డి దోచేస్తే మంత్రి బొత్స నోరు మెదపడం లేదని ఆరోపించారు. ఈ జిల్లాలో మంత్రి బొత్సకు ఆయన సతీమణికి ఆయన తమ్ముడు అప్పల నరసయ్యకు ఆయన బంధు బడుకొండ అప్పలనాయుడుకు ఆయన మేనల్లుడు మజ్జి శ్రీనివాసరావుకు అన్ని పదవులు కావాలని ఈ ప్రాంతంలో పదవులు చేయడానికి ఇంకే బీసీలు లేరా అని చంద్రబాబు ప్రశ్నించారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ అవినీతిపరుడని బొత్స ఆరోపణ చేస్తున్నాడని, ఇదే ఆరోపణ మీ నాయకుడు జగన్మోహన్ రెడ్డిని చెయ్యమనాలని చంద్రబాబు సవాల్ చేశారు. మానసిక వైకల్యంతో వైయస్ జగన్మోహన్ రెడ్డి చెప్పిందే చెబుతూ నిత్యం అబద్దాలు చెబుతూనే ఉన్నాడన్నారు. ప్రజల ఆర్థిక స్థితిగతులు మెరుగుకు టీడీపీ సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో ప్రజల జీవితాల్లో ఏ మార్పు రాలేదని ఈ రాష్ట్రంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని. మద్య నిషేధం చేస్తానంటూ కల్తీ మద్యాన్ని విక్రయిస్తున్నారన్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచనా అని అధికారం చేపట్టాక రెండు రూపాయల బిల్లును రూ.1000లతో వసూలు చేసి ప్రజలపై భారం మోపారని ఆయన అన్నారు. రూ.60లు ఉన్న మద్యం చేశాను 200 రూపాయలకు విక్రయించి రూ.150లు ప్రతి బాటిల్ పైన దోచుకుంటున్నారని ఈ దోపిడి సొమ్ము ఎవరి జేబులోకి వెళ్లిందని ప్రశ్నించారు.. రానున్న ఎన్నికల్లో టీడీపీ అఖండ విజయం సాధిస్తుందని, అధికారం, చేపట్టాక సంపాద సృష్టించి అన్ని సంక్షేమ అభివృద్ధి పథకాలను రెండింతలు చేసి అమలు చేస్తామని అన్నారు. విద్యుత్ చార్జీలు పెంచే ప్రసక్తే లేదన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దుచేసి ప్రజల భూములకు శాశ్వత హక్కులు కల్పిస్తామని ఆయన అన్నారు. సూపర్ సిక్స్ పథకాలపై ఆయన ప్రజలకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో చీపురుపల్లి అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి కిమిడి కళా వెంకట్రావు, విజయనగరం పార్లమెంటు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడు, మాజీ ఎమ్మెల్యే గద్దె బాబురావు, చీపురుపల్లి తెలుగుదేశం పార్టీ నాయకుడు, దేశం పార్టీ స్టార్ క్యాంపైనర్ కిమిడి నాగార్జున, కే త్రిమూర్తులు రాజు, జనసేన చీపురుపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ విసనగిరి శ్రీనివాసరావు, బిజెపి నాయకుడు ఎస్‌విఎల్‌ఎన్ రాజు, చీపురుపల్లి గరివిడి, గుర్ల, మెరకముడుదాం మండలాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

భగీరథీపురం లో శిరువూరు వెంకటరమణరాజు గపడగడపకు ప్రచారం

విశాలాంధ్ర-మెరకముడిదాం: రాష్ట్రంలో పేదల సంక్షేమమే జగనన్న ధ్యేయమని వైసీపీ నాయకులు శిరువూరు వెంకటరమణరాజు అన్నారు. సార్వత్రిక ఎన్ని కల్లో భాగంగా బుధవారం భగీరథపురం ఇంటింట ప్రచారంలో భాగంగా ప్రజలకు వరసులో మూడో నెంబర్ లో వున్న ఫ్యాన్ గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్యే అభ్యర్థి బొత్స సత్యనారాయణ ను అలాగే పార్లమెంట్ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్ ను గెలిపించాలని ఇంటింటి ప్రచారంలో విజ్ఞప్తి చేశారు. భగీరథీపురంలో అభివృద్ధి చెందింది అంటే బొత్స ఆధ్వర్యంలోనే జరిగిందన్నారు. కార్యక్రమంలో సిరివూరి కృష్ణమూర్తి రాజు, డాక్టర్ రవి రాజు యువనాయకులు కిరణ్ రాజు, వార్డు నెంబర్లు,తదితరులు పాల్గొన్నారు.

గొల్లపల్లి, పాత బొబ్బిలి లలో జరిగే పండుగలో ఎటువంటి ఆటంకాలు తలెత్తకూడదు...

మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి

విశాలాంధ్ర-బొబ్బిలి: ఈనెల 19, 20, 21 తేదీలలో గొల్లపల్లి, పాతబొబ్బిలి లో శ్రీ దాడితల్లి అమ్మవారు,సరే పోలమ్మ పండుగలు జరుగనున్న సందర్భంగా బొబ్బిలి, గొల్లపల్లి ,పాత బొబ్బిలి లలో ఏక్కడ ఎటు వంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి ఆదేశించారు. క్షేత్ర స్థాయి పరిశీలనలో భాగంగా మున్సిపల్ కమీషనర్ లాలం రామలక్ష్మి, రెవెన్యూ ఆఫీసర్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్, ఇన్చార్జి శానిటరీ ఇన్స్పెక్టర్, పర్యావరణ ఇంజనీరు, పబ్లిక్ హెల్త్ మేస్త్రీలు, వార్డు ఎమినిటీ సెక్రటరీలు మరియు వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలతో పాత బొబ్బిలి మరియు గొల్లపల్లి అమ్మవార్ల సినిమానోత్సవం తిరుగు ప్రాంతాలలో విస్తృతస్థాయి పర్యటన నిర్వహించారు. పాత బొబ్బిలి, ఆకుల రెల్లి వీధి, రెడ్డికి వీధి విశ్వబ్రాహ్మణ వీధి, గొల్లపల్లి, మార్కెట్ రోడ్డు, రావు వారి వీధి మెయిన్‌రోడ్ ఏరియాలలో పర్యటించి సినిమాను తిరిగినప్పుడు ఎటువంటి ఆటంకం కలుగకుండా ఉండేవిధంగా రోడ్ల పైన ఉన్న డేబ్రీస్ ఇంటి నిర్మాణ సామాగ్రిని తొలగించాలని ఏవైనా ఆక్రమణలు చేయవలసివస్తే వెంటనే చేయాలని టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ వారికి ఆదేశించారు. అవసరమైన చోట్ల రోడ్లకు మరమ్మత్తులు చేయించి సిరిమానుకు ఎటువంటి ఆటంకం కలుగకుండా చూడాలని మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్లకు ఆదేశించారు.

ఆర్టీసీ లో ప్రైవేటు వాహనాలకు మరమ్మతులు

విశాలాంధ్ర-విజయనగరం రూరల్: ఏపీఎస్ఆర్టీసీ జనతా గ్యారేజీ వర్క్స్ పేరిట విజయనగరంలోని ఆర్టీసీ వర్క్ షాప్ సంస్థలో ఆర్టీసీ బస్సులకే కాక ప్రైవేటు వాహనాలకు మరమ్మతులు చేయనున్నట్లు ఆర్టీసీ వర్క్ మేనేజర్ వరలక్ష్మి తెలిపారు. జనతా గ్యారేజ్ పేరిట అన్నిరకాల కోచ్ పనులు, బాడీ రిపేర్, సాధారణ సర్వీసింగ్ పాటు పెయింటింగ్ వేసుకునేందుకు అవకాశం ఉందన్నారు తెలిపారు. విద్యార్థుల ఇండస్ట్రియల్ విజిట్, నిరుద్యోగులకు స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కావున ఆసక్తి గల కాలేజి యాజమాన్యం, అద్దెబస్సులు యాజమాన్యంవారు టైర్ షాప్ యాజమాన్యం వారు ఈ ఫోన్ నెంబర్లుకు 7382915578 సంప్రదించాలని కోరారు.

టిడిపిలో పలు కుటుంబాల చేరిక

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని ఆకుల సీతంపేట గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీనీ వీడి పలు కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. లక్కవరపు కోటలోని శృంగవరపుకోట ఎమ్మెల్యే స్వగృహ మందు వీరికి విశాఖ ఎంపీ శ్రీ భరత్ తండ్రి ఎం. రామారావు, అలాగే రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల రాంప్రసాద్, పార్టీ నాయకులు వల్లూరి జయప్రకాష్ చేతులమీదుగా పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారిలో కోలా నాగరాజు, గుమ్మాల అప్పలకొండ, గుమ్మాల శ్రీను, రామదాసు రామారావు, రామదాసు లక్ష్మి, రామదాసు గణేష్, తదితరులు పార్టీలో చేరారు. కార్యక్రమంలో కొట్యాడ రమణమూర్తి,దుల్ల వెంకటరమణ, గుల్లిపల్లి కృష్ణకుమారి,కోలా అప్పల సత్యం, కేదారి పెంటరావు, దువ్వారి రమణ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథి జగనన్నను గెలిపిద్దాం : ఎమ్మెల్యే శంబంగి



విశాలాంధ్ర-తెర్లాం: అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు సక్రమంగా అందాలంటే మళ్ళీ ముఖ్యమంత్రి జగనన్న కావాలని బొబ్బిలి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. గురువారం తెర్లాం మండలం డి.గదబవలస, గోపాలవలస, జగన్నాధవలస, మాదంబట్లవలస, కాగం, మోదుగువలస,పాములువలస, చుక్కవలస, వి.చిన్నయ్య పేట,గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 2019 ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను సతశాతం అమలు చేసి నవరత్నాల రూపంలో సంక్షేమాన్ని ప్రజలకు అందించి ఎన్నికలకు వెళ్తున్నామని తెలిపారు. రానున్న ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు హక్కును ఫ్యాను గుర్తుపై వేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.

కొండగుంపాంలో అల్లూరి శతవర్ధంతి

విశాలాంధ్ర-నెల్లిమర్ల: విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజు శతవర్ధంతి మండలంలో కొండగుంపాంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి మొయిద పాపారావు అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యాన్ని అల్లూరి గడగడలాడించారని కొనియాడారు. మన్యం ప్రజలను బ్రిటిష్ వారి నుంచి రక్షణ కల్పించారని చెప్పారు. నేటి యువతకు అల్లూరు ఆదర్శ ప్రాయుడని తెలిపారు. కార్యక్రమంలో పోలిపల్లి సూరి, బండి సత్యనారాయణ, ఎం రమణమ్మ పాల్గొన్నారు.

42 డివిజన్లో ఎన్డీయే కూటమి అభ్యర్థి అదితి ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్: ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం విజయనగరం పట్టణంలో గల 42వ డివిజన్ కాళీఘాట్ కోలనీ, వుడా కోలనీ, దండుమరమ్మ కోలనీ ప్రాంతాలలో తెలుగుదేశం-జనసేన-బీజేపీ కూటమి అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన బాబు సూపర్ సిక్స్ పథకాలను వివరించారు.స్థానిక ప్రజల నుండి సమస్యలను తెలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ఉమ్మడి మ్యానిఫెస్టోలో పొందు పరచిన పథకాలను అమలు చేస్తామని, పట్టణ పరిధిలో అర్హులైన పేదలకు ఇళ్ల నిర్మాణం కోసం 2 సెంట్లు స్థలం మరియు గ్రామ పరిధిలో అర్హులైన పేదలకు 3 సెంట్ల స్థలం మంజూరు చేస్తామన్నారు. ఈ కూటమి ప్రభుత్వం విద్యకు మొదటి ప్రాధాన్యం ఇస్తుందని, చదువుకునే పిల్లలకు ఎంతమంది ఉంటే అందరికీ ఒక్కొక్కరికి రూ.15వేలు, ఈ వైసీపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఫీజు రీయంబర్స్మెంట్ పూర్తిగా ఆపేశారని దానివలన విద్యార్థుల చదవులు ఆగిపోయాయని, తెలిపారు. మళ్ళీ నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామన్నారు. అంబేద్కర్ విదేశీ విద్యను కూడా ఈ ప్రభుత్వం ఆపేసిందని, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన వెంటనే మెగా డియస్సీ మీద మొదటి సంతకం పెడతారని, యువతకు ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి రూ. 3 వేలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఇంటికి మంచి నీటి సదుపాయం కల్పిస్తామని, ఈ వైసీపీ ప్రభుత్వంలాగా పైప్ లైన్లో గాలిని కాకుండా మేము నీటిని సరఫరా చేస్తామని తెలియజేసారు.. ఈ ప్రభుత్వం కొత్తగా లాండ్ టైటిల్ ఆక్ట్ ను తీసుకువచ్చింది దీని వలన మీ భూములు మీ చేతిలోంచి వారి చేతుల్లోకి వెళ్తుందని, కోర్టుకు వెళ్ళిన ఏమి ప్రయోజనం ఉండదన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం రాగానే లాండ్ టైటిల్ ఆక్ట్ ను రద్దు చేస్తామని తెలిపారు. కాబట్టి ప్రజలందరూ విజ్ఞతతో అలోచించి మీ పిల్లల భవిష్యత్తుకు బంగారు బాట వేసే నారా చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రి చేయాలని కోరారు. ఈ ఎన్నికలలో ఎన్డీఏ కూటమికి మద్దతు తెలిపి సైకిల్ గుర్తుకు ఓటు వేసి నన్ను ఎమ్మెల్యేగా, కలిశెట్టి అప్పలనాయుడు ని ఎంపి గా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్త్రీ పురుష నిష్పత్తిలో తేడాలు తగ్గించాలి

జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి డాక్టర్ భాస్కరరావు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: స్త్రీపురుష నిష్పత్తిలో తేడాలను తగ్గించేందుకు కృషిచేయాలని జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి డాక్టర్ ఎస్.భాస్కరరావు కోరారు. సమాజంలో వివిధ సామాజిక రుగ్మతలు తలెత్తకుండా ఉండాలంటే, స్త్రీ పురుష నిష్పత్తి సమానంగా ఉండాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. లింగస్థ గర్భ నిర్ధారణను అరికట్టాలని, వీటికి పాల్పడే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా స్థాయి, ఉప జిల్లా స్థాయి అడ్వయిజరీ కమిటీ సమావేశాలు జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయంలో గురువారం జరిగాయి. గర్భధారణ పూర్వ మరియు గర్భస్థ పిండ ప్రక్రియ చట్టం 1994 అమలుపై ఈ సమావేశాల్లో చర్చించారు. గర్భస్థ పిండ పరిస్థితి, వ్యాధుల గుర్తింపు తదితర పరీక్షలకు వినియోగించవలసిన స్కానింగ్ పరికరాలను, లింగ నిర్ధారణకు వినియోగిస్తే క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిఎంఅండ్‌హెచ్ఓ ఆదేశించారు. ప్రోగ్రాం అధికారులు స్కానింగ్ సెంటర్లను విధిగా తనిఖీ చేయాలని సూచించారు. అసిస్టెడ్ రీ ప్రొడక్టివ్ టెక్నాలజీ రెగ్యులేషన్ (ఏఆర్‌టి) చట్టం-2021, సరోగసి రెగ్యులేషన్ చట్టం-2021 ప్రకారం జిల్లాలోని ఫెర్టిలిటీ కేంద్రాలను తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించు కోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ కె.రాణి, పిసిపిఎన్‌డిటి నోడల్ అధికారి డాక్టర్ అచ్చుతకుమారి, జిల్లా ఉప వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ ఎస్.సూర్య నారా యణ, ఘోష ఆసుపత్రి స్త్రీవైద్య నిపుణులు డాక్టర్ అరుణ శుభశ్రీ, చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఆర్.సుజాతాదేవి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పివిఎన్ జయలక్ష్మి, నేచర్ ఎన్‌జిఓ ప్రతినిధి కృష్ణ, డెమో చిన్నతల్లి పాల్గొన్నారు

టీడీపీ అభ్యర్థులను గెలిపించండి : మాజీ ఎమ్మెల్యే తెంటు

విశాలాంధ్ర-బాడంగి: తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మునాయుడు కోరారు.మండలంలో ఉన్న మల్లంపేట, ఆకులకట్ట, డి.వెక్కయపేట తదితర గ్రామాల్లో ఆయన గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొబ్బిలి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గా పోటీ చేస్తున్న బేబి నాయనను, విజయనగరం పార్లమెంటు తెలుగు దేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కలిశెట్టి అప్పలనాయుడులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రం అభివృద్ధి సాధించాలంటే అది టీడీపీతోనే సాధ్యమన్నారు.నిరుద్యోగలకు ఉద్యోగ కల్పన చంద్రబాబు నాయుడు వలనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో తెంటు రవిబాబు, ఎల్.సత్యం, సింగిరెడ్డి భాస్కర్ రావు, కొల్లి అప్పలు నాయుడు,రావిపల్లి సింహాచలంతొపాటు పలువురు నాయకులు, కార్యకర్తల పాల్గొన్నారు.

న్యాయవాదుల సంఘం అధ్యక్షునిగా పి . మోహన్ మురళీ కుమార్ ఎన్నిక

విశాలాంధ్ర-బొబ్బిలి: స్థానిక కోర్ట్ న్యాయవాదుల సంఘం అధ్యక్షులుగా పి.మోహన్ మురళీ కుమార్, ఉపాధ్యక్షులుగా మంతిని సింహాచలం, జనరల్ సెక్రెటరీగా కొల్లి సింహాచలం సంయుక్త కార్యదర్శిగా యు మల్లికార్జునరావు, కోశాధి కారిగా భోగి దాసును మెంబర్లుగా ఆర్ రమణి ఆర్ వి ఎస్ ఎస్ ప్రసాద్, డి స్వామి నాయుడు జి కృష్ణ కి అమ్మాజమ్మ లను ఎన్నుకొన్నారు. ఎన్నికల అధికారిగా పి.జగన్నాథం వ్యవహరించారు. న్యాయ వాదుల సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన పి మోహన్ మురళి కుమార్ మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యల పైన కృషి చేస్తానని చెప్పారు.

తెలుగుదేశంలోకి డా. సుంకరి రమణమూర్తి

చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-గుర్ల: ఉత్తరాంధ్ర విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షుడు, విద్యావేత్త, రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార విభాగం ప్రధాన కార్యదర్శి డా. సుంకరి రమణమూర్తి గురువారం తెలుగుదేశం పార్టీలోకి చేరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చీపురుపల్లి వచ్చిన టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రమణ మూర్తికి కండువావేసి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిక అనంతరం డా. సుంకరి మీడియాతో మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి, అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాల్సిందిగా చంద్ర బాబు తనకు సూచించినట్లు తెలిపారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తానని, అధికారంలోకి రాగానే ప్రభుత్వ పరంగా తగిన ప్రాధాన్యతనిస్తానని హామీ ఇచ్చినట్లు చెప్పారు. డా. సుంకరి రమణమూర్తి ముప్పై ఏళ్లుగా రాజకీయాలలో క్రియ శీలంగా వ్యవహరించారు. 1989 నుంచి ఆంధ్రప్ర యూనివర్సిటీ వేదికగా విద్యార్థి రాజకీయాలను నడిపారు. 1993-97 వరకూ అఖిల భారత విద్యార్థి పరిషత్ ఆంధ్ర యూనివర్సిటీ క్యాంపస్ ప్రెసిడెంట్‌గా, 1997-2009 వరకూ ఎస్ ఎస్ యూ ఐ ఏపీ రాష్ట్ర కార్యదర్శి గా, ప్రధాన కార్యదర్శి వ్యవహరించారు. 2009-2012 ఏపీ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పదవులు చేపట్టారు. 2015 నుంచి గురువారం వరకూ వైసీపీ ప్రచార విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొనసాగారు. 2005 నుంచి ఉత్తరాంధ్ర విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షునిగా కొనసాగుతూ ఏపీ సమైఖ్య ఆంధ్ర ఉద్యమాన్ని దేశ వ్యాప్తంగా గుర్తించేలా చేశారు. ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధి కోసం నిరంతరం ప్రజా పోరాటం చేశారు.

కాంగ్రెస్ అభ్యర్థి గేదెల తిరుపతి సతీమణి ముమ్మర ప్రచారం

విశాలాంధ్ర-లక్కవరపుకోట: ఎస్ కోట నియోజకవర్గం ఇండియా కూటమి అభ్యర్థి కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీచేస్తున్న గేదెల తిరుపతి సతీమణి సన్యాసమ్మ లక్కవరపుకోట మండలంలోని గురువారం భీమాలి, గేదెల వారి పాలెం, మరపల్లి, చందులూరు, వీరభద్ర పేట, మల్లి వీడు గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ఇంటింటి ప్రచారం చేపట్టారు ఈ సందర్భంగా సన్యాసమ్మ మాట్లాడుతూ భూ సంస్కరణల పేరుతో అన్ని వర్గాల ప్రజల జీవన విధానానికి విఘాతం కలిగించే ఊహకుల చట్టం రూపొందించి, ప్రజల ఆస్తులను కొల్లగొట్టేందుకు ప్రయత్నిస్తున్న పార్టీలను ప్రజలు నమ్మరాదని ఓటు అనే వజ్రాయుధంతో బుద్ధి చెప్పాల్సిందిగా ఆమె కోరారు అఖండ భారతావని ప్రజలను బానిసత్వం నుండి విముక్తి చేసి, స్వేచ్ఛ స్వాతంత్రాన్ని సాధించిన ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ను బ్రతికించాలని ఆమె కోరారు. ప్రాంతీయ మత మతతత్వ పార్టీల ప్రజల్లో కుమ్ములాటలు పెట్టి రాష్ట్రాన్ని దేశాన్ని దోచుకునే కార్పొరేట్ కంపెనీలను పెంచి పోషిస్తున్నాయని తెలియజేశారు. జాతీయ కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రంలోని సుస్థిరత సాధ్యమవుతుందన్నారు అన్ని వర్గాల ప్రజల సంక్షేమ ధ్యేయంగా వందల ఏళ్ళ ప్రజాద ప్రజాధరణ పొందిన జాతీయ కాంగ్రెస్ బలపరచాలని రాబోవు ఎన్నికల్లో ఇండియా కోటను గెలిపించి, ఇండియాను రక్షించాలని కోరారు. గేదెల తిరుపతి డాక్టర్ గా పలువురుకు స్వచ్ఛంద సంస్థ ద్వారా ఎంతోమంది పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందించారని ఉచితంగా మందులు కూడా పంపిణీ చేయడం జరిగింది ఎంతోమంది పదో తరగతి చదువుతున్న ఉత్తమ విద్యార్థులకు ఎంపిక చేసి వాళ్ళకి ఆర్థికంగా ప్రతి సంవత్సరం సంస్థ ద్వారా సహకారాలు అందించారని తెలిపారు కరోనా కాలంలో ఎంతోమంది కరోనా వ్యాధితో బాధలు బాధలు పడుతున్న వారికి వైద్య సూత్రాలు అందిస్తూ ఉచిత మందులు పంపిణీ కార్యక్రమం ఇంటి వద్దకు అందించి ఎంతోమంది ప్రాణాలను కాపాడారని ఆమె తెలియజేశారు ఇండియా కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేసి కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రజలకు ఆమె తెలియజేశారు హస్తం గుర్తుకి తమ అమూల్యమైన అతి విలువైన ఓటు ముద్రను హస్తం గుర్తుపై వేసి ఎస్ కోట ఎమ్మెల్యేగా డాక్టర్ గేదెల తిరుపతిని ఆదరించి గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలను అభివృద్ధిపథంలో నడిపిస్తా ...

కూటమి అభ్యర్థి లోకం నాగ మాధవి

విశాలాంధ్ర-నెల్లిమర్ల: తనను గెలిపిస్తే గ్రామాలను అభివృద్ధిపథంలో నడిపిస్తానని ఎన్డీఎ కూటమి అభ్యర్థి లోకం నాగమాధవి వెల్లడించారు. నెల్లిమర్ల నగరపంచాయతీలో కూటమి ఎంపీ అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడుతో కలిసి గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటుచేసి యువతకి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తానని చెప్పారు. గ్రామాల అభివృద్ధి ఎన్డీఏతో సాధ్యమని చెప్పారు. కూటమి మేనిఫెస్టోతో అన్నివర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. వైసిపి పాలనలో గ్రామాల అభివృద్ధి కుంటిపడిందని చెప్పారు. కూటమి అధికారం చేపట్టగానే గ్రామాలు సర్వాంగ సుందరంగా తయారు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో కూటమి నాయకులు సువ్వాడ రవిశేఖర్, లెంక అప్పలనాయుడు, చైర్‌పర్సన్ బంగారు సరోజిని, రవ్వా నాని, రెడ్డి వేణు, కాళ్ల రాజశేఖర్, నల్లం శ్రీనివాసరావు, కౌన్సిలర్ లెం హైమావతి తదితరులు పాల్గొన్నారు.

ఐటిఐలో దరఖాస్తుల ఆహ్వానం



విశాలాంధ్ర విజయనగరం టౌన్ : ప్రభుత్వ,ప్రైవేటు ఐటీఐ కోర్సుల్లో తొలివిడత ప్రవేశాలకు ప్రకటన విడుదలైంది. అభ్యర్థులు ఆన్‌లైన్లో జూన్ 10 లోగా వివరాలు నమోదు చేసుకోవచ్చని జిల్లా కన్వీనర్ టి.వి.గిరి తెలి పారు. అనంతరం 10వ తేదీ తర్వాత ఐటీఐకి ఒరిజినల్ ధ్రువపత్రాలతో హాజరు కావాలి. ఇతర వివరాలకు iti.ap.gov.in వెబ్సైట్ను సంప్రదించాలని కోరారు. అభ్యర్థి యొక్క ఆధార్ అనుసంధానమైన మొబైల్ నెంబర్ తో మాత్రమే

FORMAT C-1

DECLARATION ABOUT CRIMINAL CASES

As per the Judgement dated 25th September, 2018 of Honourable Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & anr.) Name and address of the Candidate:
KONDRU MURALI MOHAN
RAJAM
VIZIANAGARAM Dist.
Name of the Political Party: **TELUGU DESAM PARTY**
Name of the Election: **ANDHRAPRADESH STATE LEGISLATIVE ASSEMBLY-2024 (GENERAL)**
Name of the Constituency:
I, **KONDRU MURALI MOHAN** a Cadidate for the above mentioned election declare for public information the following details about my Criminal antecedents

(A) Pending Criminal Cases

Sl No	Name of the PS	Cr. No. & Section of Law	Date of FIR	Present Stage of Case
1	Amadalavalasa P.S.	CR No. 161/2022-341, 188 R/w 34 IPS	21-08-2022	Pending Investigation

Sd/- **KONDRU MURALI MOHAN**
TDP MLA CONTESTING CANDIDATE, RAJAM
ANDRAPRADESH STATE LEGISLATIVE ASSEMBLY-2024

Declaration about Criminal Cases

Name and address of candidate: Adapaka Suribabu;10-76, Velduru,Poosapatirega, Vizianagaram, Andhrapradesh, 535213.
Name of political party : Reforms Party of India
Name of Election : General Election to Andhrapradesh Legislative Assembly'2024
Name of constituencies : 15-Cheepurupalli and 17-Nellimarla

I Adapaka Suribabu, a candidate for the above-mentioned election, declare for public information the following details about my criminal antecedents:

Sl. No	Pending Criminal Cases			Details about cases of conviction for criminal offences	
	Name of Court	Case No. & Status of the case(s)	Section of Acts concerned & brief description of offence(s)	Name of Court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed
1	PDJ, Vizianagaram (Excise court)	CC1355/2020 TRAIL	IPC 324, 323. Allegation is harm to child with Nail cutter	Nil	Nil

Sd/- Adapaka Suribabu

వైసీపీ నుంచి టీడీపీలో పలు కుటుంబాల చేరిక

విశాలాంధ్ర-డెంకాడ: తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో గురువారం నెల్లిమర్ల నియోజకవర్గం డెంకాడ మండలం గొడ్డిపాలెం గ్రామంలో మైనపు నూకాలు ఆద్వర్యంలో వైసీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి సుమారు 30కుటుంబాలు చేరికలు జరిగాయని. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పార్టీకి కౌంట్ డౌన్ మొదలైందని నియోజకవర్గాల్లో పెద్ద మొత్తంలో తెలుగుదేశం కూటమి పార్టీలో చేరికలు జరిగాయని ఈ చేరికలతో కూటమి మరింత బలపడిందని రేపు జరగబోయే ఎన్నికల్లో కూటమి అభ్యర్థి లోకంమాధవి భారీ మెజారిటీతో గెలుపు తథ్యమని అన్నారు ఈ కార్యక్రమంలో డెంకాడ మండలం మాజీ జడ్పిటిసి పతివాడ అప్పలనారాయణ డెంకాడ మండలం పార్టీ అధ్యక్షులు పల్లె భాస్కర్ రావు మాజీ జడ్పిటిసి కంది సూర్యనారాయణ యాదవ సాధికార సమితి కన్వీనర్ కొర్నాన అదిబాబు గొడ్డిపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు కలిశెట్టి గోపి తదితర నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ దేశ భవిష్యత్తుకు పునాదిరాయి వంటిది

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గేదెల తిరుపతి

విశాలాంధ్ర-శృంగవరపుకోట: కాంగ్రెస్ పార్టీ దేశ భవిష్యత్తుకు పునాదిరాయి వంటిదని, కాంగ్రెస్ గెలుపుతోనే శాశ్వత అభివృద్ధి సాధ్యమవుతుందని, అభివృద్ధి బాటలో ముందుకు వెళతామని, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గేదెల తిరుపతి తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వెంకటరమణపేట, శృంగవరపుకోట ప్రాంతాల్లో గురువారం తిరిగి ప్రచారాన్ని కొనసాగించారు. ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులను తెలుపుతూ, ఆంధ్రప్రదేశ్లో కూడా కచ్చితంగా అభివృద్ధి బాటలో నడపాలి అంటే కాంగ్రెస్ పార్టీకి ఆశీస్సులు అందించి, అధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేయాలని తెలిపారు. కాంగ్రెస్ తోనే అభివృద్ధి, సంక్షేమము సాధ్యమవుతుందని తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేయనున్న పథకాలను, అభివృద్ధిని ప్రజలకు వివరించారు. మణిపూర్ ఘటనపై కాంగ్రెస్ అధిష్టానం మొదలుకొని పీసీసీ అధ్యక్షురాలు షర్మిల కూడా ముక్తకంఠముతో ఖండించారన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. దేశంలో శాంతి భద్రతలను కాపాడాలన్న, ప్రజాస్వామ్యంతో పాటు భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయకుండా చూడాలన్న కాంగ్రెస్ పార్టీకే సాధ్యమవుతుందని తెలిపారు. కర్ణాటక, తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాయని, అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ లో కూడా కాంగ్రెస్ పార్టీ కు రాష్ట్ర ప్రజలు ఆశీస్సులు తప్పక అందజేస్తారన్న ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను తప్పక అమలు చేసి తీరుతామని తెలిపారు. చేనేతకు జీఎస్టీని మినహాయింపు చేస్తామని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే సి ఏ ఏ, ఎన్ ఆర్ సి, ఎన్ పి ఆర్, యు సి సి చట్టాలను రద్దు చేస్తామని, రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామని తెలిపారు. రైతు రుణమాఫీ రెండు లక్షల వరకు, రైతు పెట్టుబడి మీద 50 శాతము లాభంతో మద్దతు ధర, ఉపాధి హామీ కూలీకి రోజుకు కనీసం 400 రూపాయలు వేతనము, వృద్ధులకు, వితంతువులకు రూ.4,000 పెన్షన్, వికలాంగులకు 6000రూ .పెన్షన్ ఇవ్వబడుతుందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి ఇండియా కుటుంభకే సాధ్యమవుతుందని తెలిపారు. కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య, ఇల్లు లేని వారికి ఐదు లక్షల రూపాయలతో ఇంటి నిర్మాణం, ప్రత్యేక హోదా 10 సంవత్సరాలు గ్యారంటీతో తదితర పథకాలను వెనువెంటనే అమలు చేస్తామని చేనేత వ్యాపారులు కార్మికుల సంక్షేమానికి చేనేత బ్యాంకు ఏర్పాటు చేస్తామని, పట్టు ముడి సరుకు కొనుగోలుకు 40 శాతం రాయితీ ఇస్తామని, చేనేత ప్రాంతాలలో ప్రభుత్వ సహకారంతో ముడి సరుకు విక్రయ కేంద్రాలను ఏర్పాటు

చేస్తామని కర్ణాటక తమిళనాడు రాష్ట్రాలలో మాదిరిగా ఆంధ్ర సిల్క్ బోర్డును కూడా ఏర్పాటు చేస్తామని ఆత్మహత్యలు చేసుకున్న నేతలను తగిన ఆర్థిక సహాయంతో ఆదుకుంటామని తెలిపారు. ఓటుతోనే రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని, అన్ని వర్గాల వారికి సమన్యాయం చేసేది కేవలం ఒకే ఒక్క కాంగ్రెస్ పార్టీ నేనని, గతంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రానికి ఎంతో కృషి చేసిందని నియోజకవర్గానికి అవసరమైన మౌలిక సదుపాయాలను సమకూర్చుతానని ఇండియా కూటమితోనే ఆంధ్రప్రదేశ్ కు న్యాయం చేకూర్చుతుందని, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. పేద ప్రజల గుండెచప్పుడు కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. ఈనెల 13న పోలింగ్లో కాంగ్రెస్ పార్టీకి అధిక మెజారిటీ ఇవ్వాలని వారు ఎంపీ అభ్యర్థిగా సమద్ షాహిన్ కు కూడా ఓటు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పదాల మణిబాబు, హెచ్.నానాజీ, అప్పారావు, వీరభద్రరావు, గోపి, సత్యారావు, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేగల అప్పలరాజు, సీపీఐ నేత కండిపల్లి భీముడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాతపెంట నుండి పలు కుటుంబాలు వైసీపీలో చేరిక

విశాలాంధ్ర-బొబ్బిలి: మండలం పాత పెంట గ్రామానికి చెందిన టిడిపి పార్టీకి పలు కుటుంబాలు కడియాల సతీష్ వార్డ్ మెంబర్ , ఎస్ లక్ష్మి వార్డ్ మెంబర్, మాజీ ఎంపీటీసీ గోపాలం, పాత పెంట యూత్ వారి ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శంబంగి వెంకట చిన అప్పల నాయుడు సోదరులు, శంబంగి వేణుగోపాల్ నాయుడు సమక్షంలో పాత పెంట నుంచి పలు కుటుంబాలు టిడిపి ని వీడి వైస్సార్సీపీ పార్టీలో చేరారు. పాత పెంట గ్రామస్తులు మాట్లాడుతూ జగనన్న ని సీఎంగా గెలిపించుకోవడానికి ఇక్కడ బొబ్బిలిలో శంబంగి వెంకట చిన్న అప్పలనాయుడు ని ఎమ్మెల్యేగా గెలిపిస్తామని కష్టపడి గెలుపులో ఒక భాగమవుతామని తెలిపారు.

అరసబలగలో వైసీపీని వీడి తిరిగి టీడీపీ లో చేరిక

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలోని అరసబలగ గ్రామంలో టీడీపీ అభిమానులను కొందరిని అక్రమంగా వైసీపీ లో చేర్చుకున్నారని, తిరిగి తాము టీడీపీ లో చేరినట్లు పార్టీ పెద్దలు పేర్కొన్నారు. అరసబలగ గ్రామంలో ఎస్సీ కుటుంబాలను మాయ మాటలు చెప్పి మభ్యపెట్టి వైఎస్ఆర్సీపీ లో చేరినట్లు ప్రకటించడం జరిగింది. ఆ విషయమై మా గ్రామ తెలుగుదేశం పెద్దలు వచ్చి చర్చించగా తాము మొదటి నుండీ తెలుగుదేశం పార్టీ కి విధేయులమని ఎప్పటికీ మా కష్టసుఖాల్లో తోడు గా వుండే బేబీ నాయనా తోనే మా ప్రయాణం వుంటుందని తెలిపి మా పార్టీ పెద్దలు అయిన కొరగంజీ సాయిరాం (సర్పంచ్), కోరగంజి సత్యనారాయణ, లింగుపల్లి వెంకటరావు, నల్లానా అదినాయుడు, ఆవాల లక్ష్మినారాయణ, ఆవాల రామకృష్ణ, యలమంచి రాములు,పడాల లాక్ష్మో తదితర పెద్దల సమక్షంలో పార్టీలోకి తిరిగి టీడీపీలో చేరామన్నారు.

సంక్షేమానికి పుట్టినిల్లు టిడిపియే

- ఎన్డీఏ కూటమితోనే మరింత అభివృద్ధి...

- ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల లలిత కుమారి, ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ సతీమణి తేజస్విని

విశాలాంధ్ర-వేపాడ: రాష్ట్రం లో సంక్షేమానికి పుట్టినిల్లుగా తెలుగు దేశం పార్టీయేనని శృంగవరపు కోట నియోజకవర్గం ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల లలిత కుమారి. విశాఖ ఎంపీ అభ్యర్థి శ్రీ భరత్ సతీమణి తేజస్విని లు అన్నారు.మండలంలోని వావిలపాడు గ్రామంలో గురువారం సాయంత్రం వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో రానున్నది ఎన్డీఏ కూటమియేనని ప్రస్తుత అధికార పార్టీ సైకోల వ్యవహరించి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి దోచుకొని మరల అధికారం కోసం వెంపర్లాడుతున్నారని, అలాంటి వారికి తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయని మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓట్లను సైకిల్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీ ఇవ్వాలని అలాగే రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే దిశగా అందరూ సహకరించాలని కోరారు.అలాగే అధికారంలోకి రాగానే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ప్రచారంలో భాగంగా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గండి చిన వెంకటరామయ్య టిడిపి నాయకులు గోగాడ జగన్నాథం నాయుడు, గుంటపల్లి దేముడు నాయుడు, గండి నాయుడు బాబు, రెడ్డి శ్రీనివాసరావు, సబ్బవరపు రమేష్, గండి గోవింద, వేచలపు ముత్యాల నాయుడు,బండారు కృష్ణ,కూనిరెడ్డి అప్పలనాయుడు, టిడిపి నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రశాంతవరణంలో ప్రజలు ఓటువేయాలి : ఎస్ఐ

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో ఉద్దవోలు గ్రామంలో సోమవారం జరగనున్న ఎన్నికలు దృష్టిలో పెట్టుకుని పోలీస్అధికారులు ఎస్డిపిఓ, స్థానిక ఎస్ఐ ఉద్దవోలు గ్రామ ప్రజలతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ మీటింగ్లో ఎస్ డి పి ఓ ప్రజలంతా ప్రశాంత వాతావరణం లో ఎన్నికలలో ఓటు వేసేందుకు దృష్టిపెట్టాలని, ఎటువంటి అల్లర్లు పెట్టుకోవద్దని, అలా చేస్తే మీరు కేసులలో బుక్ అవుతారని, మీ జీవితాలు పాడుచేసుకోవద్దని ప్రజలందరు ఈ విషయం గమనించి గ్రామాల్లో ప్రశాంత వాతావరణం లో ఓటు వెయ్యాలని పోలీస్ ఉన్నత అధికారులు ప్రజలను కోరారు.

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ 92 శాతం

ఓటు హక్కు వినియోగించుకున్న 1760 మంది ఉద్యోగులు

విశాలాంధ్ర-నెల్లిమర్ల : నెల్లిమర్ల నియోజకవర్గములో ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగుల కోసం నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ 92 శాతం నమోదైంది. ఉద్యోగులు మొత్తం 1906 మంది ఉండగా, 1760 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. చివరి రోజు గురువారం 23 మంది ఓటు వేశారు. పోస్టల్ బ్యాలెట్ కోసం ఈ నెల 5వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ఐదు రోజుల పాటు ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది. నెల్లిమర్ల నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎం నూకరాజు ఆధ్వర్యంలో సిబ్బంది ఎంతో పటిష్టమైన ఏర్పాట్లు చేశారు. ఉద్యోగులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఫెసిలిటేషన్ సెంటర్లో సౌకర్యాలు కల్పించారు. ఇదిలా ఉంటే హోమ్ ఓటింగ్ కు సంబంధించి నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 24 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు.

పక్కిగ్రామంలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బేబినాయన జోరుగా ఎన్నికల ప్రచారం



విశాలాంధ్ర-బొబ్బిలి: మండలం పక్కి గ్రామంలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బేబినాయన గురువారం ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహించారు. ఓటర్లు నుండి విశేష స్పందన లభించింది.పలువీదులో భారీ ఎత్తున ర్యాలీగా వెళ్లి సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే గా తనను ఎంపీగా కలిశెట్టి అప్పలనాయుడు లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో టిడిపి మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మునాయుడు తదితరులు పాల్గొన్నారు.

బాబు సూపర్ సిక్స్ పథకాలు.... పేదలకు వరాలు....

ఎన్డీఏ కూటమి అభ్యర్థి శ్రీనివాస్

విశాలాంధ్ర-దత్తిరాజేరు : ఎన్డీఏ కూ టమి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ గురువారం కె.కొత్త వలస, కె.కృష్ణాపురం, పెదకాద, దత్తి,తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలు... పేదలకు వరాలని. ఈ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపించి కూటమితోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నివర్గాల ప్రజలు చంద్రన్న పాలన కోసం ఎదురు చూస్తున్నారన్నారు. ఈనెల 13 జరిగే ఎన్నికల్లో రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై వేసి కూటమి అభ్యర్థులును గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో. చప్ప చంద్రశేఖర్, మరడ రాము,,గుషిడి జగన్నాథం,సలాది గోపి, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

రాష్ట్రంలో రాబోయే ప్రభుత్వం ఎన్డీఏ కూటమే ...

కిమిడి రామ్ మల్లిక్ నాయుడు జోస్యం

విశాలాంధ్ర- మెరక ముడిదాం: రాష్ట్రంలో ఎన్డీయే కూటమే విజయం సాధిస్తుందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రామ్ మల్లిక్ నాయుడు జోస్యం చెప్పారు. అందుకు సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మెరకముడిదాం మండలం కొండాలవేరు లో మధుర గ్రామంమైన బాడాంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రామ్ మల్లిక్ నాయుడు చీపురుపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కిమిడి కళా వెంకటరావు ను కిలిశెట్టి అప్పలనాయుడు ను జరిగిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో సభలో మాట్లాడుతూ ఈ సందర్భంగా చీపురుపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామ్ మల్లిక నాయుడు మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీకి ఓటు వేస్తే అభివృద్ధి శూన్యమేనని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు నాయుడుతోనే సాధ్యం అన్నారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయటం జరుగుతుందన్నారు. ఈ ఐదేళ్లు కాలంలో రాష్ట్రాన్ని జగన్మోహన్ రెడ్డి సర్వనాశనం చేసాడని విమర్శించారు. ఐదేళ్లలో విద్యుత్ చార్జీలు, నిత్యవసర సరుకులు ధరలు అనేక సార్లు పెంచి సామాన్య మానవుడు నడ్డి విరిచారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో సైకో పాలన పోవాలంటే సైకిల్ రావాలని అన్నారు. రాష్ట్రంలో ప్రజలు మార్పుకోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాడ్డి సన్యాసినాయుడు, అధికార ప్రతినిధి కోట్ల మోతి నాయుడు, మండల దేశం పార్టీ నాయకులు కెంగువ ధనుంజయ, బి.సుబ్బరాజు పిన్నింటి సన్యాసినాయుడు, మండల రమణ మోహనరావు, చోడవరపు బంగారం నాయుడు మాజీ సర్పంచ్ లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ పరిపాలన రాజధానితోనే ఉత్తరాంధ్ర అభివృద్ధి

వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కడుబండి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఉత్తరాంధ్ర అభివృద్ధి జరగాలంటే విశాఖ పరిపాలన రాజధాని కావాలని వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని ధర్మవరం మేజరు పంచాయతీలో ఎమ్మెల్యే అభ్యర్థి కడుబండి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ప్రాంత వెనుకబాటుతనం నిర్మూలించాలంటే జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలన్నారు. సుజల స్రవంతి ద్వారా గోదావరి జలాలను నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు అందించాలంటే ఫ్యాన్ గుర్తుకే ఓటెయ్యాలని కోరారు. ఇక ఇంటింటి కొళాయి కోసం, ప్రతి పేదవాడి ఇంటి స్థలం కోసం, ప్రతి కుటుంబ బాగుకోసం జగన్మోహన్ రెడ్డిని మళ్లీ గెలిపించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. సంక్షేమం అభివృద్ధి జోడెద్దులు వంటివని వ్యాఖ్యానించారు. ఇక 2014 ఎన్నికల సమయంలో తెలుగుదేశం, బీజేపీ, జనసేన ముగ్గురు ఫోటోలతో కూడిన మ్యానిఫెస్టోను విడుదల చేసారని, 650 హామీలు ఇచ్చి ఐదేళ్ళ వారి పాలనలో ఒక్కటీ నెరవేర్చలేదని వెల్లడించారు. మళ్లీ ఇప్పుడు ఇదే మూడు పార్టీలు కూటమిగా వస్తున్నాయని గుర్తు చేశారు. పక్క రాష్ట్రాలు, మన దగ్గర కాపీ కొట్టిన మ్యానిఫెస్టోలో సూపర్ సిక్స్ అంటూ ప్రజలను ఏమార్చేందుకు ఈ ఎన్నికల్లో వస్తున్నారని ఎద్దేవాచేశారు. ఇలాంటి కూటమి పార్టీలకు ఓటు అనే ఆయుధంతో బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. మరొక్కసారి ఇచ్చిన హామీలను నెరవేర్చే వైఎస్సార్సీపీ అభ్యర్థులుగా ఎమ్మెల్యేగా నన్ను, విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీ లక్ష్మిని రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో అల్లు మహాలక్ష్మి నాయుడు (బుజ్జి), మండల యువజన అధ్యక్షుడు అల్లు సుధీర్, స్థానిక సర్పంచ్ గాలి సన్యాసయ్య, ఎంపీటీసీ డోలా కనకమహాలక్ష్మి , నాయకులు గ్రటెడ్డి పైడితల్లి, లగుడు అవతారం, స్థానిక వార్డు సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

మరో ఐదు రోజుల్లో స్వర్ణయుగం రాబోతుంది

కోళ్ల లలిత కుమారి

విశాలాంధ్ర-జామి: మరో ఐదు రోజుల్లో రాతియుగం పోయి స్వర్ణ యుగం రాబోతుందని శృంగవరపుకోట నియోజక వర్గ ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల లలిత కుమారి అన్నారు. గురువారం మండలంలోని పావాడ,చింతాడ, రామభద్రపుర అగ్రహారం, కిర్ల గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో జనసేన ఇంచార్జ్ వచ్చిన సత్యనారాయణతో కలసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు ఎవరూ కూడా ఈ జగన్ మోహన్ రెడ్డికి భయపడాల్సిన అవసరం లేదని రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావాలని తెలిపారు. ఈ ప్రభుత్వాన్ని దించకపోతే అందరం పక్క రాష్ట్రాలకి వలసపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. అలాగే గ్రామాలు అభివృద్ధి చెందాలంటే మళ్ళీ చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని సూచించారు. ఎన్డీఏ కూటమిని అధికారంలోకి వస్తేనే రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయని తెలిపారు. కూటమి నాయకులంతా కలిసి వస్తున్నది ప్రజల కోసం, రాష్ట్ర భవిష్యత్ కోసం, యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడం కోసం, ఆడబిడ్డలకు రక్షణ కల్పించడం కోసమేనని అన్నారు. ఈ జగన్ మోహన్ రెడ్డి అభివృద్ధి ఆంధ్రప్రదేశ్ ని అవినీతి ఆంధ్రప్రదేశ్ గా మార్చాడన్నారు. 13వ తారీకున జరగబోయే ఎన్నికల్లో రెండు ఓట్లు కూడా సైకిల్ గుర్తుపై వేసి ఎంపీగా పోటీ చేస్తున్న శ్రీ భరత్ ని, ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న నన్ను అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. కోళ్లకు కార్యకర్తలు, మహిళలు అందరూ ఘన స్వాగతం పలకడం జరిగింది. అనంతరం ర్యాలీగా గ్రామాలంతా తిరుగుతూ బాబు సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ కూటమి ప్రభుత్వం రాబోయే ఆవశ్యకత గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జామి మండల తెలుగుదేశం, జనసేన, బీజేపీ నేతలు, తదితరులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థి గెలుపు నియోజకవర్గ అభివృద్ధికి మలుపు

బిజెపి జిల్లా సెక్రటరీ పిన్నింటి వాసు

విశాలాంధ్ర-డెంకాడ: ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థి గెలుపు నియోజకవర్గం అభివృద్ధికి మలుపు అవుతుందని బిజెపి జిల్లా సెక్రటరీ పిన్నింటి వాసు అన్నారు గురువారం బిజెపి ఇంటింటి కార్యక్రమంలో పాల్గొన్నారు లోకం నాగ మాధవి ని గెలిపించడం ద్వారా నెల్లిమర్ల నియోజకవర్గం సర్వతో ముఖా అభివృద్ధి సాధించే విధంగా ప్రజలంతా ఏకమై లోకం నాగ మాధవిని గెలిపించాలని భారతీయ జనతా పార్టీ . లోకం నాగ మాధవి ని మనం గెలిపించగలిగితే కొత్తగా ఏర్పడబోయే ఎన్డీఏ ప్రభుత్వంలో క్యాబినెట్ మంత్రిగా మరియు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకునే అవకాశం ఉంది కాబట్టి మనందరం గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో లోకం నాగ మాధవిని అసెంబ్లీకి పంపించగలరు అని ఆయన కోరారు నియోజకవర్గంలో బిజెపి అన్ని రకాల సహకరిస్తుందని మరి ముఖ్యంగా నియోజకవర్గ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తుందని కాబట్టి కూటమి అభ్యర్థిని లోకం మాధవిని అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరారు. లోకం మాధవి గెలుపు ద్వారా నెల్లిమర్ల నియోజకవర్గంలో రూపురేఖలు మారిపోయే పరిస్థితి ఉంది పారిశ్రామికంగా బాగా అభివృద్ధి చెందే అవకాశం ఉంది యువతకి మహిళలకు మంచి ఉపాధి అవకాశాలు దొరికే అవకాశం ఉంది కాబట్టి దయచేసి అందరూ గాజు గ్లాస్ పై ఓటు వేసి అఖండ మెజార్టీతో లోకం నాగ మాధవి ని గెలిపించగలరని అన్నారు.

నియోజకవర్గంలో 2067 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోలింగ్

రిటర్నింగ్ అధికారి పి.మురళీకృష్ణ

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్.కోట నియోజకవర్గంలో 2132 పోస్టల్ బ్యాలెట్ ఓట్లకు గాను 2067 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోలయినట్టు రిటర్నింగ్ అధికారి పి.మురళీకృష్ణ తెలిపారు. గురువారం నాడు 48 ఓట్లు పోలయ్యాయి. మొదటి రోజు 563, రెండో రోజు 787, మూడో రోజు 477, నాల్గవ రోజు 192, ఐదవ రోజు 48 ఓట్లు మొత్తంగా 2067 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోలవ్వగా 65మంది వినియోగించుకోలేదని వెల్లడించారు. శృంగవరపుకోట ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ గురువారం సాయంత్రంతో ముగిసింది. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు పోలింగ్ కొనసాగింది. కాగా పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును సచివాలయం, ఆర్టీసీ, పోలీసు, ఉపాధ్యాయులు, మీడియా ప్రతినిధులు తదితరులు వినియోగించుకున్నారని రిటర్నింగ్ అధికారి పి.మురళీకృష్ణ వివరించారు. కాగా ఎల్.కోట తహశీల్దార్ ప్రసాదరావు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ను పర్యవేక్షించారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సందర్భంగా పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇక పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సరళిని వైసీపీ, టీడీపీ శ్రేణులు పరిశీలించారు.

నన్ను ఈసారి గెలిపించకపోతే మరి ఎన్నికల్లో పోటీ చేయను

- టీడీపీ, వైసీపీ ఎన్నికల్లో వందల కోట్లు కుమ్మరిస్తున్నారు

- విలేకరుల సమావేశంలో విశాఖ ఎంపీ అభ్యర్థి కే ఏ పాల్

విశాలాంధ్ర-శృంగవరపుకోట: నన్ను ఈసారి గెలిపించకపోతే మరి ఇకపై ఎన్నికల్లో పోటీ చేయనని విశాఖ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కే ఏ పాల్ స్పష్టం చేశారు. ఎస్.కోట నియోజకవర్గంలో కే ఏ పాల్ సుడిగాలి పర్యటన చేశారు. బుధవారం రాత్రి ఎస్.కోట పట్టణంలోని మద్రాస్ కాఫీ వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో డాక్టర్ పాల్ మాట్లాడుతూ నేను గెలిచిన వంద రోజుల్లో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు, పరిశ్రమల కల్పన వంటి అభివృద్ధి కార్యాచరణకు శ్రీకారం చూడతానని హామీ ఇచ్చారు. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం, వైసీపీ పార్టీలు వందల కోట్లు కుమ్మరిస్తున్నారన్నారు. నేను చారిటీలకు, పాస్టర్ల వంటి వారికి కనీస సాయం చేయనీయకుండా అడ్డుకుంటున్నారని, బ్యాంకు ఖాతాలు బ్లాక్ చేశారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇక స్టీల్ ప్లాంట్ ప్రయివేటు పరం కాకుండా హైకోర్టులో కేసులు వేసి స్వయంగా వాదించి స్టే తీసుకొచ్చానని గుర్తు చేశారు. నియోజకవర్గ ప్రజలు నాకు కుండ గుర్తుపై ఓట్లు వేసి విశాఖ ఎంపీగా గెలిపించాలని ప్రజలకు మీడియా ముఖంగా అభ్యర్థించారు. అలాగే నన్ను గెలిపిస్తే నిరుద్యోగ భృతి రూ.6వేలు, అర్హులైన డిగ్రీ, ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లకు ఉద్యోగ కల్పన చేస్తామని, రోడ్లు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని వెల్లడించారు.

- అందరూ నాకు పూజ చేసిన వాళ్లే..

నరేంద్ర మోదీ, మన్మోహన్ సింగ్ మొదలుకొని అందరూ నాకు పూజలు చేసిన వాళ్లే. ఇప్పుడు నేను మీ బిడ్డను, నన్ను గెలిపించండి. మీరు కుండ గుర్తుకు ఓటేసి గెలిపిస్తే.. నేను మీ కుటుంబాలను నింపుతా. ఒక్కొక్కరు వంద, వెయ్యి మంది చొప్పున చెప్పండి. ఎందుకంటే మీరే నా కార్యకర్తలు బూత్ ఏజంట్లు అందరూ నావాళ్లే. మీకు దొంగలు కావాలంటే వాళ్ళు లేదా మంచి పాలన కావాలంటే నేను. కుండ గుర్తుకు ఓటెయ్యండి మీకు అభివృద్ధి అంటే చేసి చూపిస్తా. అవినీతి లేని పాలన ఆక్రమణలు, కబ్జాలు లేని పాలన. సేవ చేసే పాలన అందిస్తా. హిందు, ముస్లిం, క్రిస్టియన్ కలిసుండే పాలన శాంతి కోరేపాలన కే ఏ పాల్ లక్ష్యం అని వివరించారు.

11వ తేదీ సాయంత్రం 5 గంటలతో ప్రచారాలు బంద్

ప్రింట్ మీడియా ప్రకటనలకు ఎం సి ఎం సి అనుమతి

జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి

విశాలాంధ్ర-విజయనగరం: ఎంసిసి నిఘా బృందాలైన ఎఫ్.ఎస్.టి , ఎస్.ఎస్.టి లు, ఎక్స్పెండిచర్ బృందాలు వాహనాల తనిఖీలలో , నగదు, మద్యం, వస్తువుల పంపిణీ ల పై దృష్టి పెట్టాలని, రానున్న మూడు రోజుల్లో చురుకుగా పని చేయాలని జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి ఆదేశించారు. ఎం సి సి బృందాలు పక్షపాత రహితంగా పని చేయాలనీ సూచించారు. గురువారం కలెక్టర్ నాగలక్ష్మి వెబెక్స్ ద్వారా సమావేశం నిర్వహించి పలు సూచనలు జారీ చేసారు. ఉత్సవాలు, వేడుకల, సమావేశాల పై, దృష్టి ఉంచి అక్కడ చేస్తున్న ఖర్చులను, బహుమతుల పంపిణీల పై కన్నేసి ఉంచాలన్నారు. అభ్యర్థుల ప్రచారం 11వ తేదీ సాయంత్రం 5 గంటల తో ముగుస్తుందని, 12 వ తేదీన డోర్ టు డోర్ ప్రచారాన్ని అనుమతించడం జరుగుతుందని, అయితే పరిమిత సంఖ్య లోనే అనుమతించాలని స్పష్టం చేసారు. వాహనాలన్నిటికి 11వ తేదీ తో అనుమతులు ఆపివేయాలని, 12, 13 తేదీలలో అభ్యర్థుల వాహనాలకు ఆర్.ఓ పాస్ లు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలకు 48 గంటల ముందు నుండి (11వ తేదీ నుండి 13 సాయంత్రం వరకు) మద్యం దుకాణాలు బంద్ చేయాలనీ, అక్రమ మద్యం, డబ్బు పంపిణీల పై గట్టి నిఘా ఉంచాలని తెలిపారు. అన్ని వాహనాలను చెక్ పోస్టుల వద్ద తప్పకుండ తనిఖీలు జరపాలని తెలిపారు. నిఘా బృందాలకు మజిస్టీరియల్ పవర్స్ ఉన్నాయని, అక్రమాల పై వెంటనే చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రింట్ మీడియా లో 12, 13 తేదీలలో ప్రకటనల కోసం ఎం సి ఎం సి అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని స్పష్టం చేసారు. 11వ తేదీ సాయంత్రం 6 గంట నుండి 144 సెక్షన్ అమలు లో ఉంటుందని తెలిపారు. ఈ సమావేశం లో ఎం సి సి నోడల్ అధికారి అరుణ శ్రీ , ఎక్స్పెండిచర్ నోడల్ అధికారి డా.సత్య ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.